# స్కూల్‌కు వెళ్తామని మారం చేసే రోజులు వచ్చాయి..

● పేద విద్యార్థుల ఆకలి తీర్చేందుకే అల్పాహారం పథకం ప్రారంభం ● మంచిర్యాల అదనపు కలెక్టర్లు రాహుల్, మోతీలాల్



బెల్లంపల్లి : విద్యార్థులతో కలిసి బ్రేక్ ఫాస్ట్ చేస్తున్న అదనపు కలెక్టర్ రాహుల్



మంచిర్యాల అర్బన్ : అల్పాహారాన్ని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ మోతీలాల్

బెల్లంపల్లి, అక్టోబర్ 6: ఇప్పటికే అమలవుతున్న మధ్యాహ్నం భోజనం, రాగి జావ పథకంతో పాటుగా ప్రస్తుత సీఎం బ్రేక్ ఫాస్ట్ పథకంతో పిల్లలు స్కూల్ వెళ్తామని మారం చేసే రోజులు వచ్చాయని మంచిర్యాల అదనపు కలెక్టర్ రాహుల్ అన్నారు. నియోజకవర్గంలోని బెల్లంపల్లి నంబర్-2 ఇంక్లైన్ జడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో ఆయన సీఎం బ్రేక్ ఫాస్ట్ పథకాన్ని శుక్రవారం ప్రారంభించారు. విద్యార్థులతో కలిసి ఆయన బ్రేక్‌ఫాస్ట్ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలోని 28వేల పాఠశాల్లో సుమారు 23 లక్షల మంది విద్యార్థులకు ఈ పథకం ద్వారా ప్రయోజనం కలుగుతుందన్నారు. దసరా తర్వాత అన్ని పాఠశాలల్లో ఈ పథకం ప్రారంభమవుతుందని వెల్లడించారు. ఆరు రోజుల్లో మెనూ ప్రకారం రుచికరమైన, పోషకరమైన పదార్థాలు విద్యార్థులకు అందిస్తారని వివరించారు. విద్యా, మున్సిపల్, ఐసీడీఎస్ విభాగాల సమన్వయంతో పథకం కొనసాగుతుందని తెలిపారు. మన ఊరు-మన బడి పథకంతో విద్యార్థుల హాజరు శాతం పెరిగిందని, బ్రేక్ ఫాస్ట్‌తో మరింత హాజరు శాతం పెరుగుతుందని పేర్కొన్నారు. విద్యార్థులు రెట్టింపు ఉత్సాహంతో చదివి ఉన్నత భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలని సూచించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ జక్కుల శ్వేత మాట్లాడుతూ దేశంలోనే ఈ పథకం మొదటి సారిగా తమిళనాడులో కొనసాగుతుండగా రెండవ రాష్ట్రం తెలంగాణలోనే ప్రారంభమైందని గుర్తుచేశారు. తమిళనాడులో కేవలం ప్రాథమిక పాఠశాలల్లో మాత్రమే అమలవుతుండగా సీఎం కేసీఆర్ మాత్రం 1 నుంచి పదవ తరగతి వరకు పిల్లలందరికీ ఈ పథకాన్ని అమలు చేయడం పిల్లల సంక్షేమంపై ఆయనకున్న పెద్దమనసుకు నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో మహేశ్వర్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, సీడీపీవో ఉమాదేవి, కౌన్సిలర్లు, బీఆర్‌ఎస్ నాయకులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**విద్యార్థులకు ఆకలి తీర్చేందుకే -అదనపు కలెక్టర్ మోతీలాల్**

మంచిర్యాల అర్బన్, అక్టోబర్ 6 : పేద విద్యార్థుల ఆకలి తీర్చేందుకే అల్పాహారం పథకాన్ని తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించిందని అదనపు కలెక్టర్ మోతీలాల్ పేర్కొన్నారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో అల్పాహార పథకం శుక్ర వారం మొదలైంది. జిల్లా కేంద్రంలోని గర్మిళ్ల పాఠశాలలో ముఖ్య అతిథిగా హాజరై అల్పాహార పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యాహ్నం బలవర్ధకమైన ఆహారంతో పాటు ఉదయం కూడా అల్పాహారం అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మారుతీప్రసాద్, డీఈవో కార్యాలయ ఎస్వో శ్రీనివాస్, సీడీపీవో విజయలక్ష్మి, పాఠశాల హెచ్‌ఎం రాజేశ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**ప్లేట్లు, గ్లాసులు అందజేత**

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మంచిర్యాల మున్సిపాలిటీ కమిషనర్ మారుతీ ప్రసాద్ శుక్రవారం 160 ప్లేట్లు, 160 గ్లాసులు విద్యార్థులకు బహుమతిగా అందజేశారు. పేద విద్యార్థులకు సహాయ సహకారాలు అందించేందుకు ముందుంటానన్నారు.

## బతుకమ్మ చీరెల పంపిణీ

మంచిర్యాలటౌన్, అక్టోబర్ 6: మంచిర్యాల పట్టణం పాత మంచిర్యాలలోని ప్రాథమిక పాఠశాల వద్ద శుక్రవారం మున్సిపల్ చైర్మన్ పెంట రాజయ్య మహిళలకు బతుకమ్మ చీరెలను పంపిణీ చేశారు. బతుకమ్మ పండుగను మహిళలు సంతోషంగా నిర్వహించుకోవాలనే ఆకాంక్షతో ముఖ్యమంత్రి కేసీఆర్ చీరెలను పంపిణీ చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు బొలిశెట్టి కిషన్, ఎర్రం తిరుపతి, పల్ల రాజన్న, బీఆర్‌ఎస్ నాయకులు వెంకటేశ్వర్‌రావు, వడ్నాల రవీందర్, వేముల గురువయ్య, పెంట తిరుపతి, శెట్టి శ్రీనివాస్, ధరణి శ్రీనివాస్, తూముల ప్రభాకర్, రమేశ్‌యాదవ్, తదితరులు పాల్గొన్నారు.



పాతమంచిర్యాలలో చీరెలను పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్మన్ పెంట రాజయ్య



వేమనపల్లిలో...

**వేమనపల్లిలో..**

వేమనపల్లి, అక్టోబర్ 6: వేమనపల్లి మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఎంపీపీ కోళి స్వర్ణలత ఆధ్వర్యంలో మహిళలకు బతుకమ్మ చీరెలను పంపిణీ చేశారు. స్థానిక యువతకు స్పోర్ట్స్ కిట్లను కూడా అందజేశారు. అనంతరం సుంపుటం, కళ్లెంపల్లి గ్రామపంచాయతీల్లో రూ.10 లక్షల వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్లను ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో తహసీల్దార్ సదానందం, జడ్పీటీసీ చంద్రకళ, వైస్ ఎంపీపీ ఆత్రం గణపతి, సింగిల్ విండో చైర్మన్ వెంకటేశం, కో ఆప్షన్ సభ్యుడు షామీద్‌పాషా, వేమనపల్లి సర్పంచ్ మధుకర్, సర్పంచ్ కొండగొర్ల బాపు తదితరులు పాల్గొన్నారు.

**కాసిపేటలో..**

కాసిపేట, అక్టోబర్ 6 : కాసిపేట మండలంలోని లంబాడీతండా(డీ), ధర్మరావుపేట గ్రామ పంచాయతీల్లో బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు బొల్లు రమణారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మంజులారెడ్డి, సర్పంచ్ అజ్మీరా తిరుపతి నాయక్, ఉప సర్పంచ్ అజ్మీరా రాజేశ్, పురుషోత్తం, ఏనుగు సుధాకర్ రెడ్డి, మహిళలు పాల్గొన్నారు.

**తపాలాపూర్‌లో..**

జన్నారం, అక్టోబర్ 6 : మండలంలోని తపాలాపూర్ గ్రామంలో బతుకమ్మ చీరెలను సర్పంచ్ నైనాల తిరుపతి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రాజు, వార్డు సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.



కాసిపేట : లంబాడీతండా(డీ)లో..



జన్నారం : తపాలాపూర్‌లో..

## క్రీడా రంగానికి ప్రాధాన్యం

సీసీసీ నస్పూర్, అక్టోబర్ 6: క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేసి క్రీడా కిట్ల రాష్ట్ర సర్కారు పంపిణీ చేస్తున్నదని నస్పూర్ మున్సిపల్ చైర్మన్ ఈసంపల్లి ప్రభాకర్ తెలిపారు. శుక్రవారం సాయంత్రం నస్పూర్‌లో మున్సిపాలిటీలోని 16 వార్డులకు క్రీడా కిట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మేకల దాసు, పూదరి కుమార్, బెడికె లక్ష్మి, బౌతు లక్ష్మి, పంబాల గంగాఎర్రయ్య, జబీన్‌హైమద్, కమిషనర్ తన్నీరు రమేశ్, ఆర్‌వో సతీశ్, తదితరులు పాల్గొన్నారు.



సీసీసీ నస్పూర్ : క్రీడా కిట్ అందజేస్తున్న నస్పూర్ మున్సిపల్ చైర్మన్ ప్రభాకర్



దండేపల్లి : స్పోర్ట్స్ కిట్‌లు అందిస్తున్న సర్పంచ్

**దండేపల్లి మండలంలో..**

దండేపల్లి, అక్టోబర్ 6 : దండేపల్లి మండలంలోని ధర్మారావుపేట, కొర్విచెల్మలో యువకులకు స్పోర్ట్స్ కిట్లను సర్పంచులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు గౌడపు భీము, దాసరి దేవక్క, ఎంపీటీసీ ముత్తె రాజన్న, ఉపసర్పంచ్ ముద్దసాని తిరుపతి, జీపీ కార్యదర్శులు, అంగన్‌వాడీ కార్యకర్త ప్రసన్నకుమారి, యువకులు ఉన్నారు.



కాసిపేట : రొట్టెపల్లిలో పంపిణీ చేస్తున్న సర్పంచ్ పెంద్రం కవిత హన్మంతు

**కాసిపేటలో..**

కాసిపేట, అక్టోబర్ 6 : కాసిపేట మండలంలోని రొట్టెపల్లిలో క్రీడా సామగ్రిని సర్పంచ్ పెంద్రం కవిత హన్మంతు చేతుల మీదుగా క్రీడాకారులకు అందించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు అల్క పెద్దలు, కో ఆప్షన్ సభ్యులు చిక్రం భీం, కుర్సింగ తిరుపతి, నాయకులు అల్క రాజు, పోగుల రవి, టేకం శ్రీనివాస్, స్థానికులు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యుడు ప్రవీణ్‌కు సన్మానం



ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యుడు ప్రవీణ్‌ను సన్మానిస్తున్న ఉద్యోగులు

బెల్లంపల్లి, అక్టోబర్ 6: రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యుడిగా పదవీ బాధ్యతలు చేపట్టిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేణికుంట్ల ప్రవీణ్‌ను జిల్లా గ్రంథాలయ ఉద్యోగులు, సిబ్బంది కలిశారు. శుక్రవారం పట్టణంలోని బూడిదగడ్డ బస్తీలోని ఆయన నివాసంలో కలిసి పుష్ప గుచ్ఛం అందించి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో యూడీసీ కృతిన్, గ్రంథాలయాధికారులు ఉప్పు గోపీ, ఎస్. మురళీ, రామారావు, అనిల్‌కుమార్, యూ.స్వరూప, అటెండర్లు ఇరుగురాల శ్రీనివాస్, చక్రవర్తి, బీ.సంపత్, సీ హెచ్. శంకరయ్య, స్వీపర్లు నీలి రమేశ్, సత్యనారాయణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కోరం లేక మండల సమావేశం వాయిదా

బెల్లంపల్లిరూరల్, అక్టోబర్ 6: బెల్లంపల్లి మండల సర్వసభ్య సమావేశాన్ని శుక్రవారం కోరం లేకపోవడంతో ఎంపీడీవో డీ.రాజేందర్ వాయిదా వేశారు. ఉదయం 11 గంటలకు జరగాల్సిన సమావేశానికి కొన్ని శాఖల అధికారులు మినహా సభ్యులెవరూ హాజరు కాలేదు.

## ఉద్యోగాలు సాధించే దిశగా అడుగులు వేయాలి

కాసిపేట, అక్టోబర్ 6 : యువత చెడు మార్గంలో వెళ్లకుండా ఉన్నత విద్యను అభ్యసించి ఉద్యోగాలు సాధించే దిశగా అడుగులు వేయాలని బీఆర్‌ఎస్ కాసిపేట మండల అధ్యక్షుడు బొల్లు రమణారెడ్డి సూచించారు. శుక్రవారం కాసిపేట మండలంలోని దేవాపూర్‌లో పోలీస్, ఆర్మీ ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులను శాలువాలతో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు మడావి అనంతరావు, గడ్డం పురుషోత్తం, మెరుగు తిరుపతి, రాకేశ్, సాగర్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రభుత్వంలో రోడ్లకు మహర్దశ

కాసిపేట, అక్టోబర్ 6 : తెలంగాణ ప్రభుత్వంలో గ్రామీణ రోడ్లకు మహర్దశ వచ్చిందని సోమగూడెం సర్పంచ్ కొరికొప్పుల ప్రమీలాగౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం సోమగూడెం భరత్ కాలనీ గ్రామ పంచాయతీలో రూ.10 లక్షల నిధులతో సీసీ రోడ్ల నిర్మాణానికి సర్పంచ్ కొరికొప్పుల ప్రమీలాగౌడ్ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ చుంచు మల్లమ్మ, కార్యదర్శి రాయలింగు, వార్డు సభ్యులురాలు జాడి ప్రమీలా, చీమల శైలజ, బెడదల భాగ్య, కుమ్మరి మల్లేశ్, ఏముర్ల మల్లయ్య, గోగర్ల సత్తయ్య, ముడిమడుగుల రాజన్న, కారోబార్ ప్రేం తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీ పాఠశాల తనిఖీ

తాండూర్, అక్టోబర్ 6 : మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయాన్ని ఎంఈవో వాసాల ప్రభాకర్ శుక్రవారం తనిఖీ చేశారు. సంగ్రహణాత్మక పరీక్షల నిర్వహణను పరిశీలించారు. విద్యార్థులను సమస్యలు, వసతులను అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం భోజనాలు అందించాలని ఎస్వో సుమనకు సూచించారు. ఎంఈవో వెంట ఉపాధ్యాయులు, క్లస్టర్ రిసోర్స్ పర్సన్ నాగరాజు ఉన్నారు.

### సమాచారం ఇవ్వకుండానే ఇండ్లు కూల్చివేశారని ఫిర్యాదు

తాండూర్, అక్టోబర్ 6 : బోయపల్లి శివారులోని తన రెస్టారెంట్, నివాస గృహాన్ని కానిస్టేబుల్ క్రాంతి, ల్యాండ్ సర్వేయర్ సత్యనారాయణ, హైవే అధికారులు తనకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే జేసీబీతో కూల్చివేయించారని బాధితుడు కొలిపాక శివ నారాయణ ఆరోపించాడు. ఈ మేరకు వారిపై చర్యలు తీసుకోవాలని తాండూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపాడు.

## పారిశుధ్య పనులు సక్రమంగా చేపట్టాలి

● డీఎల్పీవో ఫణిందర్‌రావు

తాండూర్, అక్టోబర్ 6 : మండలంలోని అన్ని గ్రామపంచాయతీల పరిధిలో ప్రతి రోజూ పారిశుధ్య పనులు సక్రమంగా చేపట్టాలని డీఎల్పీవో ఫణింధర్‌రావు గ్రామపంచాయతీ సిబ్బందిని ఆదేశించారు. శుక్రవారం బోయపల్లి గ్రామపంచాయతీ సందర్శించి కార్యదర్శి, సిబ్బందికి పలు సూచనలు చేశారు. రోడ్లు, డ్రైన్‌లను ప్రతి రోజూ శుభ్రంగా ఉంచాలని, ప్రతి రోజూ ఇంటింటికీ వెళ్లి చెత్త సేకరణ చేపట్టి సెగ్రిగేషన్ చేయాలన్నారు. వర్మి కంపోస్ట్ తయారు చేయాలని ఆదేశించారు. గ్రామపంచాయతీ రికార్డులను తనిఖీ చేశారు. ట్రాక్టర్ వాయిదాలు, సీసీ చార్జీలు ఎప్పటికప్పుడు చెల్లించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో సత్యనారాయణ, కార్యదర్శి రమేశ్, పంచాయతీ సిబ్బంది ఉన్నారు.